# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
18 ఆగస్టు 2026


# రేవల్లిలో పేదల బియ్యానికి 'దళారీ' దారి!

## రేషన్ బియ్యం గ్రామాల్లోనే 'కొనుగోలు'!

## లబ్ధిదారుల నుంచి కిరాణా షాపులకు.. అక్కడి నుంచి పక్క జిల్లా కేంద్రానికి తరలింపు?




**రేవల్లి ఆగస్ట్ 17 (నినాదం)**
పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం గ్రామస్థాయిలోనే చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ దుకాణాల నుంచి బియ్యం తీసుకుంటున్న కొందరు లబ్ధిదారులు వాటిని స్థానిక కిరాణా దుకాణాల్లో విక్రయిస్తున్నట్లు సమాచారం. ఈ బియ్యాన్ని కిరాణా వ్యాపారులు సేకరించి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి తరలించి అక్కడ ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు గ్రామాల్లోనే కొందరు వ్యాపారులు సిద్ధంగా ఉండటంతో ఈ వ్యవహారం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బియ్యం తిరిగి వ్యాపారుల చేతుల్లోకి చేరి, మధ్యలో పలుమార్లు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.గ్రామాల్లో రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న వారిపై నిఘా పెట్టడంతో పాటు, బియ్యం ఎక్కడి నుంచి వస్తోంది.. ఎక్కడికి తరలుతోంది.. ఎవరికి విక్రయిస్తున్నారు అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రజావాణితో ప్రజా సమస్యలు పరిష్కరించుకోవాలి

**మోతె ఆగస్టు 17 (నినాదం ):**
మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో శిరీష అన్నారు ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ప్రజావాణి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు విధిగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు అదేవిధంగా ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తప్పకుండా ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమంలో ఉండాలని ఆదేశించారు ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో మండలం నుంచి ప్రజావాణి పిటిషన్లు 4 పిర్యాదు వచ్చినట్లుగా తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజావాణి నోడల్ అధికారి ఎంపీడీవో శాంసన్ తహసిల్దార్ ఎం వెంకన్న ఎంఈఓ గోపాలరావు ఏవో అరుణ ఎంపీఓ వంశీకృష్ణ పిర్ ఏఈ రంగారావు APO నగేష్ apm మంజుల సూపర్డెంట్ విజయకుమారి వివిధ శాఖల అధికారులు పాల్గొనారు

# ఆస్థి అనుభవిస్తూ...అన్నం పెట్టకుండా బయటకు గెంటేశారు

## ఈ పంతులమ్మ ఉంటే పిల్లలను బడికి పంపం... 16 దరఖాస్తులు...8 తక్షణ పరిష్కారం... ప్రజావాణి లో వినతుల వెల్లువ

**నేలకొండపల్లి ఆగస్టు17( నినాదం)**
తన కుటుంబ సభ్యులు ఆస్తిని అనుభవిస్తూ అన్నం పెట్టకుండా.ఇంటి నుంచి బయటకు గెంటేశారని ఓ వృద్ధురాలు అధికారులకు విన్నవించారు. నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కి పలు సమస్యల పై వినతులు అందించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ యం.యర్రయ్య అధ్యక్షతన ప్రజావాణి ని స్వీకరించారు. చెన్నారం గ్రామానికి చెందిన సీతమ్మ అనే వృద్ధురాలు తనకున్న రెండు ఎకరాలను



స్వాధీనం చేసుకుని.. తను అన్నం కూడ పెట్టకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టారని ఫిర్యాదు చేశారు.తమకు న్యాయం చేయాలని కోరారు. కోనాయిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితాకుమారి పేరెంట్స్ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటమే కాకుండా విద్యార్థుల పై చెయ్యి చేసుకుంటున్నారని ఆరోపించారు. గ్రామంలో జరిగే పంక్షన్ లకు విద్యార్థులను బోజనాలకు తీసుకెళ్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు చదువు చెప్పకుండా.నిర్లక్ష్యంగా వ్యవహారించటంతో పాటు నిత్యం సెలవులు పెడుతున్నారని.విద్య పట్ల నిర్లక్ష్యంగా చూపే ఉపాధ్యాయురాలని మార్చకుంటే తమ పిల్లలను బడికి పంపకుండా తాము ప్రవేట్ కు పంపుతామని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామానికి చెందిన పేరెంట్స్ బొడ్డు ప్రమీలా, ఉపేందర్, చెరుకుపల్లి రాజేష్ తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంప్రసాద్, మండల విద్యా శాఖాధికారి బి.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## కాటారం కేజీబీవీలో
# వృక్ష సంరక్షణ కార్యక్రమం

**కాటారం, ఆగస్టు 17( నినాదం):**
పర్యావరణ పరిరక్షణపై విద్యార్థినుల్లో అవగాహన కల్పించేందుకు కాటారం కేజీబీవీలో సోమవారం వృక్ష సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలోని తల్లి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థినులు చెట్టును ఆలింగనం చేసుకున్నారు. అనంతరం మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెట్లు ప్రాణవాయువు ను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి మొక్కను నాటడంతో పాటు అది పెద్ద వృక్షంగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి, పర్యావరణంపై అవగాహన, బాధ్యత పెంపొందించేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయ, నళిని, శిరీష, సుజాత, మణిమాల, అరుణ, రాజమణి, కవిత, శ్రీలత, స్వప్న, సరిత, మౌనిక, శ్రావ్య, లక్ష్మీ, రాజేశ్వరి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు

**కొడంగల్,ఆగష్టు 17(నినాదం)**
ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణికి కొడంగల్ నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో కలిపి తొమ్మిది ఫిర్యాదులు అందినట్లు ఆయా మండలాల ఎంపిడిఓలు తెలిపారు. మండల కేంద్రాల్లో నిర్వహించిన ప్రజావాణి కి బొంరాస్ పేట్ మండలం లో 04,దుద్యాల మండలంలో 02,కొడంగల్ మండలం లో 02,దౌల్తాబాద్ మండలం లో 01 చొప్పున ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు.



## వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు వెంటనే
# సాగునీరు విడుదల చేయాలి

### సీపీఐ(ఎం), బీఆర్ఎస్, సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ డీఈ కార్యాలయం ఎదుట ఆయకట్టు రైతుల ఆందోళన

### రెండు గంటల పాటు డీఈ ని చుట్టుముట్టిన ఆయకట్టు రైతులు.. ఆందోళనతో సాగునీరు విడుదల చేసిన అధికారులు





**వైరా ఆగస్టు 17(నినాదం):**
వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని వరి పంటలకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీలు సిపీఐ(ఎం), బీఆర్ఎస్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ఆధ్వర్యంలో వందలాది మంది రైతులు సోమవారం ఇరిగేషన్ డీఈ కార్యాలయం ఎదుట తీవ్ర ఆందోళన నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు రైతులు కార్యాలయం వద్ద బైఠాయించి, ఇరిగేషన్ డిఈ నాగబ్రహ్మయ్యను చుట్టుముట్టి సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి లాల్మియా లు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్‌పై ఆధారపడి 18 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారని, ప్రస్తుతం పంట ఎదుగుదల దశలో ఉన్న సమయంలో సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్‌లో 17.5 అడుగుల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాగునీటి కోసం రైతులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి రాకముందే వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళన సందర్భంగా తీవ్ర ఆవేదనకు గురైన రైతు బోడేపూడి మాధవరావు సాగునీరు విడుదల చేయించి పంటలను కాపాడాలని కోరుతూ ఎస్ఐ పుష్పాల రామారావు కాళ్లమీద పడి వేడుకున్నారు. రైతుల పరిస్థితిని చూసిన పోలీసులు, అధికారులు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించారు. అనంతరం అధికారులు, పోలీసుల సమక్షంలో అఖిల పక్ష నాయకులు, రైతులతో చర్చలు జరిగాయి. వరి పంటకు నష్టం జరగకుండా అవసరమైన సాగునీటిని విడుదల చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు అందించాలని రైతులు కోరారు. రైతుల ఆందోళనకు అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలిపారు.సాగునీటి సమస్యను తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రతి నెల సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలతో వైరా రిజర్వాయర్ నింపడానికి ఇరిగేషన్ అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. అఖిల పక్షం ఆందోళనతో స్పందించిన ఉన్నత అధికారులు ఇచ్చిన హామీ మేరకు వెంటనే సాగు నీటిని విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా పంట చేతికి వచ్చే వరకు సాగునీటిని విడుదల చేయాలని, లేని పక్షంలో రైతులతో కలిసి భారీ ఎత్తున ఆందోళన చేపడతామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్,తోట నాగేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, మల్లెంపాటి రామారావు, బెజవాడ వీరభద్రం, గుడిమెట్ల మోహన్ రావు, షేక్ నాగుల్ పాషా, మాడపాటి మల్లికార్జునరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, బాజోజు రమణ, బాణాల కృష్ణమాచారి, ముత్తమాల విజయరాజు, కంచర్ల నాగేశ్వరరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, వెంపటి రాజా, బీఆర్ఎస్ నాయకులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, బట్టా భద్రయ్య, షేక్ లాల్ ముహమ్మద్, ఏదునూరి శ్రీనివాసరావు, తిరుపతి శ్రీను, చిలకా కోటయ్య, తన్నీరు నాగేశ్వరరావు, సక్కుబాయి, వల్లబి శ్రీనివాసరావు, కొమరనేని వెంకటేశ్వరావు, పారుపల్లి నాగం, మరికంటి శివ, సెట్టిపల్లి శ్రీను, యరమల శ్రీనివాసరెడ్డి, కందుల ఓంకార్, తడికమల్ల నాగేశ్వరరావు, ఇలాసాగరం నరేష్, సింగారపు నరేష్, సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ నాయకులు యలదండి బాబు, అఖిల పక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, వందల సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ రైసిద్దీన్

**మెట్ పల్లి ఆగస్ట్ 17: ( నినాదం)**
ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన ప్రాంతాన్ని శుద్ధి చేశారంటూ వచ్చిన ఆరోపణలను నిరసిస్తూ సోమవారం మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా వెళ్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ రైసిద్దీన్ మాట్లాడుతూ.. కుల వివక్షకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ దళిత నాయకుడికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్య దళితులు, బహుజనుల పరిస్థితిపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధుల పట్ల కూడా వివక్షకు సంబంధించిన ఆరోపణలు రావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాట్లాడుతూ.. దళిత, బహుజన వర్గాలతోపాటు ప్రజలంతా ఏకమవుతున్నారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మైలారపు రాంబాబు, కాంగ్రెస్ కౌన్సిలర్లు మసుల ప్రవీణ్, ఖాజా అజీమొద్దీన్, గుడిగందుల అజయ్, పందిరి రమేష్, రెబ్బస్ మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ప్రణయ్, పట్టణ జనరల్ సెక్రటరీలు జెట్టి లక్ష్మణ్, మార్గం కిరణ్, వైస్ ప్రెసిడెంట్ నేమూరి లవ్, మైనార్టీ టౌన్ అధ్యక్షుడు అబ్దుల్ జాకీర్, మైనార్టీ నాయకులు పసి బేగ్, సమ్ము, కాంగ్రెస్ నాయకులు పిప్పెర రాజేష్, ద్యావనపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 26న మధిరలో ఉచిత రక్తదాన శిబిరం

### తల సేమియా బాధితులకు అండగా నిలవాలి.

### మిలాద్-ఉన్-నబి సందర్భంగా మధిర షాదీ ఖానా లో రక్తదాన శిబిరం ఏర్పాటు.

### మౌలానా షేక్ ముజాహిద్.

### తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**మధిర, ఆగస్టు 17 (నినాదం):**
మధిర మిలాద్–ఉన్ –నబి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆగస్టు 26 వ తేదీన మధిర పట్టణంలోని షాదీ ఖానా లో భారీ ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ తెలిపారు. ఆదివారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ నివాసంలో ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో మౌలానా మాట్లాడారు. ఈ రక్త దాన కార్యక్రమం ఆగస్టు 26న ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త అందించిన ప్రేమ, సోదర భావం, మానవ సేవ సందేశాన్ని ఆచరణలో చూపేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మౌలానా షేక్ ముజాహిద్ వివరించారు. మనం చేసే రక్తదానం ముఖ్యంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నపిల్లల ప్రాణాలను కాపాడటానికి, అత్యవసర చికిత్స పొందుతున్న రోగులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ మహోన్నత సేవా కార్యక్రమంలో మధిర పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల యువత, సోదరులు, స్వచ్ఛంద సేవకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మీ స్నేహితులు, బంధువులను కూడా ప్రోత్సహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## తుంకిమెట్ల చెరువులో
## అక్రమ మట్టితరలింపును
# అరికట్టండి

### కలెక్టర్ కార్యాలయం లో ఫిర్యాదు

### అధికారులు పట్టించుకోవడం లేదు

### ప్రజావాణి లో తుంకిమెట్ల గ్రామస్తులు

**కొడంగల్, ఆగష్టు 17(నినాదం)**
బొంరాస్ పేట్ మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో ఉన్న సిక్కం చెరువులో గత 45 రోజుల నుండి అక్రమంగా మొరంమట్టి,ఒండ్రు మట్టి ఇసుక ను తరలిస్తున్నారనీ, అక్రమ మట్టి తరలింపును అరికట్టాలని తుంకిమెట్ల గ్రామప్రజలు సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. అక్రమ మట్టి తరలింపు ఇలాగే కొనసాగితే చెరువు ఎడారి గా మారుతుందనీ, నీరు నిల్వదనీ, దీంతో రైతులకు, పశుసంపదకు తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు.అక్రమ మట్టి తరలింపును అరికట్టాలని మండల తహసీల్దార్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులకు ఇప్పటికే సమాచారం అందించామనీ, అయినా అధికారులు పట్టించుకోవడం లేదని లేఖలో పేర్కొన్నారు. అక్రమ మట్టి తరలింపును అరికట్టకపోతే చెరువు అక్రమార్కుల చేతుల్లోకి పోతుందని తుంకిమెట్ల గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటి వరకు అక్రమంగా తరలించిన మట్టి విలువ రూపాయలలో యాభై లక్షల పైచిలుకు విలువైనదిగా పేర్కొన్నారు.అక్రమ మట్టి తరలింపు అరికట్టడం తోపాటు ఇప్పటి దాకా తరలించిన మట్టి విలువను లెక్కించి డబ్బులు వెనక్కి తీసుకుని ప్రభుత్వ ఖజానాకు జమచేయించాలని లేఖలో పేర్కొన్నారు. అక్రమ మట్టి తరలింపుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నట్లు తుంకిమెట్ల గ్రామస్తులు పేర్కొన్నారు.కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన వారిలో తిరుపతయ్య, ఎస్ కె.జలీల్, అంజిలయ్య,యాదయ్య, ఆనిఫ్, నవీన్ గౌడ్,శాము, రాము, రాజు,బాలుచారీ, ముకుంద్, గోపాల్,సుభాష్, నర్సయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి
## నాలుగు ఫిర్యాదులు

**కోడేరు ఆగష్టు 17( నినాదం).**
ప్రజా సమస్యల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరయ్యారు గత రెండున్నర సంవత్సరాల నుండి నిర్వహించని ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలని ఆదేశించడంతో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రెవెన్యూకు సంబంధించిన లబ్ధిదారులు నాలుగు దరఖాస్తులను ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నారు మండల స్థాయి అధికారులు తహసిల్దార్ ఎండి జమీల్ విద్యుత్ శాఖ ఏఇ వ్యవసాయ శాఖ అధికారులు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
18 ఆగస్టు 2026

# తెల్లాపూర్‌లో అభివృద్ధి నిధుల జోరు..

### సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు

**రామచంద్రపురం, ఆగస్టు 17(నినాదం) :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం మండల్ పరిధిలోని తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడంతో పాటు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరియు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం తెల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి. ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూరదృష్టితో తెల్లాపూర్ ప్రాంతంలో విద్యారంగానికి పెద్దపీట వేశారు. తెల్లాపూర్ డివిజన్ కార్యాలయం పక్కన ఉన్న ఎకరం స్థలంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యనందించే ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి రూ. 48 కోట్లు కేటాయించడం చరిత్రాత్మకం" అని కొనియాడారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ. 28 కోట్లు, తెల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ. 26 కోట్లు, డబుల్ బెడ్‌రూమ్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ. 15 కోట్లు




కేటాయించడం పట్ల సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడి, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి దీటుగా మెరుగైన విద్యా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వారు స్పష్టం చేశారు. మరోవైపు, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా తన ఇష్టానుసారంగా వచ్చి ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఒక్క ప్రభుత్వ అధికారి కూడా లేకుండానే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి వెళ్లడంపై వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ



కార్యక్రమాలను నిబంధనల ప్రకారం, సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని వారు హెచ్చరించారు. తెల్లాపూర్ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేయడం పట్ల స్థానిక ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్, తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, అరుణ్ గౌడ్, రాజేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి తూర్పు శ్రీనివాస్, వడ్డే శీను, బుల్లి రవి, రాజు, పాండు,మధు, వజిత్, రోహిణి,నరేందర్ రెడ్డి, అరుణ్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై బీజేపీ నిరసన..

### అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం



**రామచంద్రపురం, ఆగస్టు 17 (నినాదం) :** ప్రభుత్వ పనులకు సంబంధించి స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, నిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా శంకుస్థాపనలు చేస్తే ఊరుకునేది లేదని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి ప్రోటోకాల్ పాటించకుండా శంకుస్థాపన చేశారంటూ వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం పటాన్‌చెరు జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా వచ్చే ఏ అభివృద్ధి పనులకైనా స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులను, అధికారులను సమన్వయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే స్థానిక మెదక్ ఎంపీ రఘునందన్ రావును ఈ కార్యక్రమానికి ఎందుకు పిలవలేదని, అలాగే ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సైతం ఏ కారణంగా విస్మరించారంటూ వారు అధికారులను నిలదీశారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్సీలకు సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ ఉల్లంఘించి అధికారిక కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఖచ్చితంగా వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా ప్రభుత్వ స్థలాన్ని అధికారులు శుభ్రం చేయిస్తున్నారని, సరిగ్గా అదే స్థలంలో అధికారులకు ఎలాంటి సమాచారం లేకుండానే ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం ఏమిటని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి తీరుపై కూడా బీజేపీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో నిబంధనలు, ప్రోటోకాల్ కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, బిజెపి సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, ప్రవీణ్, కోటీ రవి, రవి తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫుడ్ పాయిజన్ పైన సమగ్ర విచారణ జరిపించాలి

### కలెక్టర్ బాధిత విద్యార్థులకు

### భరోసా కల్పించి న్యాయం చేయాలి


### SFI ఆధ్వర్యంలో KGBV హాస్టల్ వద్ద ధర్నా




**చేర్యాల ఆగస్టు 17 (నినాదం):** మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఫుడ్ పాయిజన్ కారణంగా 19 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం అస్వస్థతకు గురైన విద్యార్థినులను వెంటనే చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు కారణమైన హాస్టల్ ఎస్ ఓ పైన అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని, విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్‌లో పరిశుభ్రత మరియు భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని ధర్నాలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖీ× చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ హాస్పిటల్ వెళ్లి విద్యార్థులను పరామర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థినుల ఆరోగ్యంతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటుభవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్‌లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల్ కార్యదర్శి హరీష్ లెనిన్ రాజ్ మరియు ఇతరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే మా లక్ష్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**రామచంద్రపురం, ఆగస్టు 17(నినాదం) :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం మండల్ పరిధిలోని తెల్లాపూర్‌లో పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మరో ప్రతిష్ఠాత్మక విద్యా కేంద్రానికి అంకురార్పణ జరిగింది. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 323లో రూ. 48 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 'క్యూర్ అర్బన్ స్కూల్' నిర్మాణ పనులకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. ఒకే ప్రాంగణంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు... ఎకరా విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ఆధునిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్యాబోధన సాగనుంది. నియోజకవర్గంలో ఆర్థిక స్థోమత లేక ఏ ఒక్క విద్యార్థీ నాణ్యమైన విద్యకు దూరం కారాదనే ఉద్దేశంతోనే విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తెల్లాపూర్ ప్రాంతంలో ఈ పాఠశాల వందలాది మంది విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ప్రధాన వసతులు ఇవే:

**డిజిటల్ క్లాస్‌రూమ్‌లు**
**అత్యాధునిక సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు**
**సమృద్ధిగా పుస్తకాలతో కూడిన లైబ్రరీ విశాలమైన ఆటస్థలాలు**

కేవలం చదువు మాత్రమే కాకుండా క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత వంటి అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర వికాసానికి బలమైన పునాది వేయనున్నట్లు ఆయన వెల్లడించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, రాములు గౌడ్, దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోటి హర్ష ,-అప్షన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్,

### సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17(నినాదం ):** రాష్ట్ర పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో లక్షలాదిమంది ఉన్నత విద్యను అభ్యసించిన వారికి నిరుద్యోగ కోరల్లో చిక్కిన యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైందన్నారు. 2014లో మోడీ సర్కార్ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 12 ఏండ్లు గడుతున్నప్పటికీ ఉద్యోగాలు కల్పించకుండా యువతను మోసం చేస్తున్నారు. కేంద్ర మంతృత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. ఐటి రంగంలో వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నెరవేర్చలేదు. మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప కొత్త రిక్రూట్మెంట్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు కనిపిస్తామని అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా 62 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందన్నారు. 20వేల కానిస్టేబుల్ పోస్టులకు ఖాళీలు ఉంటే 7వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం అన్ని ప్రభుత్వ శాఖలో సుమారు




9వేల మంది పదవి విరమణ పొందుతున్నారు. తెలంగాణలో 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 11వేల కోట్ల స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి. ఈనెల 20న నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నిర్వహించే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు చాతళ్ల జంగయ్య, బుగ్గరాములు, అంజయ్య, రావుల జంగయ్య, కిషన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, నాయకులు విజయమ్మ, ఇందిరా,స్వప్న, ఆనంద్, శంకర్, నర్సింహ, చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జంగయ్య, గజ్జల మహేష్, లింగం, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశీ, తరంగ్, శ్రీకాంత్, మణి, బన్నీ, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో మౌలిక వసతులు...

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### కాలనీ అభివృద్ధియే ప్రధాన ధ్యేయం

### న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా శ్రవణ్ కుమార్



**జవహర్ నగర్, ఆగస్టు 17 (నినాదం):** కాలనీలోని మౌలిక వసతులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీ అభివృద్ధి ప్రధాన ధ్యేయమని న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ స్పష్టం చేశారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ న్యూ అంబేద్కర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా న్యూ అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడుగా శ్రవణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కాలనీలోని మౌలిక వసతుల కల్పనకు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, కాలనీ అభివృద్ధి ఏ ధ్యేయంగా పనిచేస్తామని, కాలనీలోని మౌలిక వసతులైన డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్తు, తదితర ప్రజల కనీస అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీ నూతన కమిటీ సభ్యుల వివరాలను శ్రవణ్ కుమార్ అందించారు. కాలనీ గౌరవ అధ్యక్షులుగా కుతాడి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి భాస్కర్, ఉపాధ్యక్షులుగా మారయ్య మందస్వామి మేడ రమ శ్రీదేవి కోశాధికారిగా టి. భాస్కర్ సంయుక్త కార్యదర్శి నరసింహ సలహాదారులుగా యాదగిరిరావు రామకృష్ణ శ్రీనివాసరావు వెంకటేష్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నాగరాజు శంకర్ రేవతి రాణి మంజుల లలిత చిలుకనిర్మల శంకర్ యాదవ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, రైతు బీమా పథకాలను అమలు చేయాలి

### బిఆర్ఎస్ పట్టణపార్టీఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం

**చేర్యాల ఆగస్టు 17 (నినాదం):** చేర్యాల పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో గారికి కళ్యాణలక్ష్మి, రైతు బీమా, పథకాలను అమలు కోసం బి ఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించడం జరిగినదిఈ కార్యక్రమం ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయకుండా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన రైతు బీమా ,కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, లాంటి పథకాలు పేదప్రజలకు, రైతులకు ఉపయోగ పడుతున్న టువంటి వాటిని అమలు చేయడంలో ప్రభుత్వము నిర్లక్ష్యం వహిస్తూ ఇట్టి పథకాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తున్నప్రభుత్వం వెంటనే అట్టి నిర్ణయాన్ని మార్చుకొని పేదలకుఉపయోగపడే పథకాలను వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండు చేస్తుందని అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య, వైస్ చైర్ పర్సన్ మేడిశెట్టి ఉమా ఉన్నారు అలాగేబిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాసుపత్రి సందర్శించి మద్దూర్ మండలంలోని కస్తూర్బా హాస్టల్లోని విద్యార్థినిలుకు ఫుడ్ పాజినై చేర్యాల ప్రభుత్వ



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారిని కలిసి ఆరోగ్య పరిస్థితిలను తెలుసుకున్నారు దీనికి బాధ్యులైన సిబ్బందిపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు కార్యక్రమంలో కౌన్సిలర్స్ నిమ్మ సుప్రజ, కమలాపురం గీతాంజలి, టౌన్ జాయింట్ సెక్రెటరీ బుర గోని తిరుపతి సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, బిరెడ్డి ఇన్నారెడ్డి, కందుకూరి సిద్ధి లింగం గుప్తా, ఎర్రోళ్ల రామచంద్రం, మంచాల కొండయ్య, రాళ్ల బండి పరిపూర్ణం, పచ్చి మడ్ల మానసగౌడ్, రామగళ్ళ బాబు భూమిగారి రాజేందర్, ఔచర్ల కిష్టయ్య, ఔషర్ల కిషోర్, ముచ్చేందర్, నవీన్, పాల్గొన్నారు.

## దళితుల ఇండ్ల కూల్చివేతను విరమించుకోవాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం




**చేర్యాల, ఆగస్టు 17 (నినాదం):** చేర్యాల పట్టణంలో రోడ్డు విస్తరణ పేరుతో దళితుల ఇండ్లను కూల్చివేసే చర్యలను వెంటనే విరమించుకోవాలని కోరుతూ బాధితులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని అంబేడ్కర్ నగర్ మీదుగా భారీ వాహనాలు వెళ్లకుండా తక్షణమే కమాన్ (ఆర్చ్) ఏర్పాటుచేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. రోడ్డు విస్తరణ సాకుతో నిరుపేద దళితుల ఆవాసాలను తొలగిస్తే తాము రోడ్డున పడతామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాల గుండా రవాణా వాహనాలు వెళ్లకుండా కమాన్ నిర్మించి తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత బాధితులు గుస్క వెంకటేశం, అంజయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మృతిడి కుటుంబానికి 5 వేల ఆర్థికసాయం

**చేర్యాల ఆగస్టు 17 (నినాదం):** వ్యవసాయ పనులు చేస్తుండగా హఠాత్తుగా మృతి చెందిన ఆటో కార్మికుడు బండ సాయిలు కుటుంబాన్ని సోమవారం రాంపూర్ గ్రామ సర్పంచ్ శెట్టే కొమురయ్య పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అవసరమైన సమయంలో తన వంతు సహకారం అందిస్తామని సర్పంచ్ శెట్టే కొమురయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నిమ్మ లక్ష్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శెట్టే ఓజయ్య, బండారి అంజయ్య, బండ కనకయ్య, బండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్త్యాల రైతు వేదికలో ప్రజావాణి..


### ప్రజా సమస్యలపై 11 ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు



**చేర్యాల ఆగస్టు 17 (నినాదం):** ముస్త్యాల రైతు వేదికలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 11 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో ఇరిగేషన్ ఏఈకి సంబంధించిన సమస్యలపై 4 ఫిర్యాదులు, భూ సమస్యలపై 3, రైతు భరోసా కోసం 1, ఇందిరమ్మ ఇల్లు కోసం 1, ఉపాధి హామీ పథకం అమౌంట్ కోసం 1, తాడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్) పోస్టు కోసం 1 ఫిర్యాదు అందింది. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్పూర్, ఆగస్ట్ 17,(నినాదం ):** పటాన్చెరు పట్టణానికి చెందిన సీసాల రాజు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న పటాన్చెరు--తిరుపతి పాదయాత్రను సోమవారం ఉదయం పట్టణంలోని మహంకాళి దేవాలయం వద్ద పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో వరుసగా 22 సంవత్సరాలుగా తిరుపతికి పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక విశ్వాసంతో చేపడుతున్న ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని, యాత్రికులందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం కిష్టారెడ్డిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాణిక్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుపతి పాదయాత్రను కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.



ఈ సందర్భంగా యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు సురక్షితంగా తిరుపతి చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని ఆకాంక్షించారు.

మంగళవారం : తెలంగాణ
18 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్నా ఎంపీడీవో తాసిల్దార్ :

### ప్రతి ఫిర్యాదును స్వీకరించాలి. ఎంపీడీవో రామకృష్ణ.



**నిర్మల్ ప్రతినిధి, సోన్: ఆగస్టు 17 ( నినాదం):** మండల స్థాయి ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోన్ మండల కేంద్రంలోని సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయపు సమావేశపు భవనంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ప్రజావాణి లో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డ్రైనేజి నిర్మాణ పనులకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ సంతోష్ కుమార్, డా.విజయ్ కుమార్, మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

## ఇద్దరు బైక్ దొంగల అరెస్ట్...

## జల్సాల కోసం బైక్ దొంగతనం



**లక్ష్మణ్ చందా: ఆగస్టు 17 ( నినాదం):** జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్టు లక్ష్మణ చందా ఎస్సై శ్రీలత పేర్కొన్నారు. మండలము లోని కనకాపూర్ గ్రామం లో ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న ఒక్కుఊ శూ మోటార్ సైకిల్ ను దొంగతనం చేసినా సాయిలు అనే వ్యక్తి .... అట్టి మోటార్ సైకిల్ అమ్మేస్తే సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అనే ఉద్దేశం తో దొంగతనం చేసి....తీసుకెళ్లి షేక్ రంజన్ అనే వ్యక్తికి 5,000 రూపాయలకు అమ్మి వెయ్యడం జరిగింది..... రంజన్ అనే వ్యక్తి ఇట్టి మోటార్ సైకిల్ దొంగతనం చేసినదే అని తెలిసి కూడా తక్కువ రేట్ కు వస్తుంది అని కొనడం జరిగింది....సోమవారం మధ్యాహ్నం సమయంలో లక్ష్మణ్ చందా పోలీసులు లక్ష్మణ్ చందా నందు వాహన తనిఖీ చేస్తుండా ....ఇట్టి ఒఊ శూ ఎశేశీతీ షఎఎశ్రీవ పై రంజన్ అనే వ్యక్తి వస్తూ...పోలీస్ వారిని చూసి ఇతని వద్ద గల మోటార్ సైకిల్ దొంగతనం చేసినదే అని , పోలీస్ వారు ఆపితే ఎలాంటి పేపర్ లు లేవని మోటార్ సైకిల్ పై పారిపోవడానికి ప్రయతిస్తుండగ పోలీస్ వారు పట్టుకొని విచారించిన తరవాత ....తర్వాత ఇట్టి మోటార్ సైకిల్ ను దొంగలించిన సాయిలు అనే వ్యక్తి నీ కూడా పోలీసులు వెతికి పట్టుకొని అతనిని కూడా అదుపులోకి తీసుకుని విచారించి..... రంజన్ మరియు సాయిలు అనే ఇద్దరిని రిమాండ్ కు తరలించడం జరిగింది...

**నిందితుల వివరాలు...**

1. కొండపల్లి సాయిలు
2 షేక్ రంజన్
నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు....
01 ద్వి చక్ర వాహనం

## మండల కేంద్రాల్లో ప్రారంభమైన ప్రజావాణి

### హుస్నాబాద్ లో మొదటిరోజు ప్రజావాణిలో పది దరఖాస్తుల స్వీకరణ..!




**హుస్నాబాద్ ఆగస్టు 17 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం ఇకపై మండల కేంద్రాల్లోనూ ప్రారంభమైంది. గతంలో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు జిల్లా కేంద్రాలు, డివిజన్ కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో ప్రజలు సమయం, ప్రయాణ ఖర్చులు వెచ్చించాల్సిన పరిస్థితి ఉండేది. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇకపై మండల కేంద్రాల్లోనే ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించడంతో ప్రజలకు మరింత చేరువగా పాలన అందుబాటులోకి వచ్చింది. హుస్నాబాద్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రారంభమైన తొలిరోజే 10 అర్జీలు ప్రజావాణికి వచ్చినట్లు ఎంపీడీవో సురేష్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో తెలిపారు. మండల స్థాయిలోనే ప్రజావాణి అందుబాటులోకి రావడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు జిల్లా, డివిజన్ కేంద్రాలకు వెళ్లే ఇబ్బందులు, ప్రయాణ ఖర్చులు తగ్గడంతో పాటు తమ సమస్యలను స్థానికంగానే అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించింది.



# కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్‌పై బీఆర్ఎస్ నిరసన

### పథకాన్ని కొనసాగించాలని డిమాండ్.. తహసీల్దార్‌కు వినతిపత్రం

**చింతలమానేపల్లి ఆగస్టు 17(నినాదం):** చింతలమనేపల్లి మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి తహసీల్దార్ గేడం ప్రకాశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టింద న్నారు. ఈ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిందని పేర్కొన్నారు.

**పేద కుటుంబాలకు అండగా నిలిచిన పథకం**

ఆడపిల్లల వివాహం అనేది పేద కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద భారంగా మారుతున్న పరిస్థితుల్లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా నిలిచాయని నాయకులు అన్నారు. వివాహ ఖర్చుల సమయంలో ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కుటుంబాలకు కొంత ఊరట కలిగిస్తోందని



తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించడంలో నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. హైకోర్టులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా పథకాన్ని రద్దు చేసే దిశగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పేదల సంక్షేమానికి సంబంధించిన పథకాలపై రాజకీయ నిర్ణయాలు తీసుకోకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందించాలని డిమాండ్ చేశారు.

**అర్హులందరికీ వెంటనే సాయం అందించాలి**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దరఖాస్తుల పరిశీలన, మంజూరు, చెక్కుల పంపిణీలో జాప్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించా లని, పథకం విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమ పథకాలను నిలిపివేయడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలపై మరింత భారం పడుతుందని అన్నారు.

**ప్రభుత్వంపై నినాదాలు**

నిరసన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..

### రాస్తారోకో నిర్వహించిన పాలిటెక్నిక్ విద్యార్థులు

**హుస్నాబాద్ ఆగస్టు 17 (నినాదం) :** ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని, జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సావుల ఆదిత్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మార్పుల వల్ల పాలిటెక్నిక్ కళాశాలలు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థను యథాతథంగా కొనసాగిస్తూ పాలిటెక్నిక్ విద్యను మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్యా వ్యవస్థ అని, అలాంటి సాంకేతిక విద్యను ప్రైవేట్ సంస్థల్లో విలీనం చేయడం ద్వారా ఇంజనీర్ కావాలనే లక్ష్యంతో ఉన్న విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికే పాలిటెక్నిక్ కళాశాలలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, వాటిని విలీనం చేయకుండా మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక కోర్సులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమల అనుసంధానం, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యువ భారత నైపుణ్య విశ్వవిద్యాలయం పేరుతో శక్తి విభాగంలో పాలిటెక్నిక్ కళాశాలలను చేర్చే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే జీవో నంబర్ 97ను రద్దు చేసి పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా కొనసాగించాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వసతి గృహాల కన్వీనర్ రాజేష్, జిల్లా విద్యార్థి అభివృద్ధి విభాగం కన్వీనర్ చరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాహుల్, నగర కార్యదర్శి రాజు, నగర ఉపాధ్యక్షులు సంతోష్, అంజి, మేఘన, రవళి, సంధ్యతో పాటు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.








## గాంధీనగర్‌లో కల్వర్టు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**హుస్నాబాద్ ఆగస్టు 17( నినాదం):** హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. వర్షాకాలంలో మత్తడి పడే సమయంలో ఈ మార్గం గుండా వెళ్లేందుకు గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గ్రామ సర్పంచ్ పోలు సంపత్ తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.25 లక్షలు మంజూరు చేయడంతో కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టినట్లు చెప్పారు. నిధులు మంజూరు చేసి సహకరించిన మంత్రికి ఈ సందర్భంగా సర్పంచ్ పోలు సంపత్ కృతజ్ఞతలు తెలిపారు. కల్వర్టు నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నరాజు, గాంధీనగర్ గ్రామ ఉపసర్పంచ్ ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొమ్మగాని రాజ్ కుమార్ గౌడ్, ఆల్ ఇండియా బంజారా నాయకులు భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి ప్రజలు సహకరించాలి..

## ఎల్లమ్మ రోడ్డుకు మొదలైన కూల్చివేతలు



**హుస్నాబాద్ ఆగస్టు 17 ( నినాదం):** హుస్నా బాద్ పట్టణంలోని ఎల్లమ్మ రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. రహదారి విస్తరణకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించే పనులను అధికారులు చేపట్టారు. రోడ్డు విస్తరణ పూర్తయితే భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం కలుగుతుందని మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి తెలిపారు. అభివృద్ధి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె ప్రజలను కోరారు. రోడ్డు విస్తరణ వల్ల రానున్న రోజుల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు బొల్లిశెట్టి రాజు, వైద్యం కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం చేపడుతున్న పనులకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు కోరారు.

### కళ్యాణలక్ష్మీ-షాదీ ముబారక్

## నిధులను విడుదల చేయాలి

### స్టే ఎత్తివేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**చేవెళ్ల, ఆగస్టు 17(నినాదం):** కళ్యాణలక్ష్మీ-షాదీ ముబారక్ పథకం (నిధులు) చెక్కుల పంపిణీపై కోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకం చెక్కుల పంపిణీ నిలిచిపోవడంతో అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్టేను ఎత్తివేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చెక్కులను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమానికి ఉపయోగపడే ఈ పథకాన్ని ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగించాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవో, చేవెళ్ల తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నియోజకవర్గ మాజీ ఇంచార్జి దేశమల్ల ఆంజనేయులు, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, మంగమ్మమల్లేష్, మైనార్టీ మండల నాయకుడు మహ్మద్ జాహెద్, నాయకులు విజయర్య క్షత్రియ, రామాగౌడ్, అంజన్ గౌడ్ తలారి యాదయ్య, బేగరి అనిల్ కుమార్, బేగరి దశరథ్, శేరి రాజు, కడమంచి ఆనంద్, నత్తి కృష్ణారెడ్డి, కసిరే వెంకటేష్, శేరి శివారెడ్డి, కరుణాకర్ రెడ్డి, దర్శన్, పృథ్వీ, నర్సింలు, తోట శేఖర్, ప్రభాకర్ రెడ్డి, మొక్రం రాజు, కుమార్, బాలు, ప్రశాంత్, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు ఘన స్వాగతంలి



**మహాదేవపూర్ ఆగస్టు 17, (నినాదం):** విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట మధుకర్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు బైక్ ర్యాలీతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని పార్టీ మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, అలీమ్ తో పాటు పలువురు మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నవజాత శిశువు మృతి కేసులో ముగ్గురి అరెస్ట్

**మంచిర్యాల, ఆగస్టు 17 (నినాదం):** సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నవజాత మగ శిశువును చెట్ల పొదల్లో పడేసిన ఘటనలో పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ సోమవారం వెల్లడించారు.

**గర్భం తొలగించేందుకు మాత్రలు..**

పోలీసుల వివరాల ప్రకారం.. గోమాస సంధ్య (30) భర్తతో మనస్పర్థల కారణంగా మూడేళ్లుగా నస్పూర్ లోని తల్లిగారి వద్ద ఉంటోంది. ఈ క్రమంలో రామగిరి శ్రీనివాస్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరి మధ్య ఏర్పడిన సంబంధంతో సంధ్య గర్భం దాల్చింది. గర్భాన్ని తొలగించేందుకు సంధ్య, శ్రీనివాస్‌లు మెడికల్ షాపులో పనిచేసే తంగళ్లపల్లి మనోజ్‌కుమార్‌ను సంప్రదించారు. మనోజ్‌కుమార్ తనతో కలిసి పనిచేసే చెల్లోజు సాయికృష్ణను సంప్రదించగా.. అతడు ఐదు మాత్రలు తీసుకొచ్చి ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. వాటిని మనోజ్‌కుమార్ సంధ్యకు అందించాడు.

**చెట్ల పొదల్లో శిశువును పడేసి..**

మాత్రలు తీసుకున్న అనంతరం ఈ నెల 10న సంధ్యకు మగ శిశువు జన్మించాడు. శిశువును ఎవరికీ కనిపించకుండా చేయాలనే ఉద్దేశంతో సంధ్య, శ్రీనివాస్‌లు లక్ష్మీనగర్ సమీపంలోని చెట్ల పొదల్లో పడేయాలని నిర్ణయించినట్లు పోలీసులు తెలిపారు. శ్రీనివాస్ శిశువును అక్కడ వదిలి వెళ్లిపోయాడు.

**ఏడుపు విని.. 112కు సమాచారం...**

శిశువు ఏడుపు విన్న స్థానికులు వెంటనే 112కు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని శిశువును ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ శిశువు మృతి చెందింది.

**ముగ్గురు అరెస్ట్.. ఒకరు పరార్**

ఈ కేసులో గోమాస సంధ్య, తంగళ్లపల్లి మనోజ్‌కుమార్, చెల్లోజు సాయికృష్ణలను పోలీసులు అరెస్ట్ చేశారు. రామగిరి శ్రీనివాస్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. అరెస్ట్ చేసిన ముగ్గురిని కోర్టులో హాజరుపరిచారు.

**వేగంగా దర్యాప్తు..**

ఫిర్యాదు అందిన వెంటనే మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, నిఘా ఆధారాలతో తక్కువ సమయంలోనే కేసును ఛేదించినట్లు డీసీపీ తెలిపారు. కేసు దర్యాప్తు అధికారి మంచిర్యాల రూరల్ సర్కిల్ సీఐ జి. రవీందర్, సీసీసీ నస్పూర్ ఎస్ఐ ఎం. ప్రశాంత్, ఎస్ఐ-2 టి. జితేందర్‌సింగ్, ఏఎస్సై ఎం.డి. ఇజాజ్, కానిస్టేబుళ్లు వెంకటసాయి, నరేందర్, ఇతర పోలీసు సిబ్బందిని డీసీపీ అభినందించారు.

## రిటైర్మెంట్ వేళ విషాదం..

## భార్య చేతిలో భర్త దుర్మరణం

### రోకలిబండతో కొట్టి హతమార్చిన భార్య..!



**హుస్నాబాద్ ఆగస్టు 17 ( నినాదం);** ఆహుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. కాలనీలో నివాసం ఉంటున్న కోటి వెంకటేశ్వర్లు (62)ను ఆయన భార్య రాజమణి రోకలి బండతో కొట్టి చంపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజమణి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎంగా విధులు నిర్వహి స్తుండగా, వెంకటేశ్వర్లు ఆసిఫాబాద్ జిల్లాలో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెలాఖరులో వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ చేయాల్సి ఉండగా, ఆదివారం రాత్రి భార్యాభర్తల మధ్య ఆస్తి పంపకాలు, రిటైర్మెంట్‌కు సంబంధించిన డబ్బుల విషయంలో గొడవ జరిగినట్లు తెలుస్తోంది. వాగ్వాదం తీవ్రం కావడంతో రాజమణి రోకలి బండతో భర్త వెంకటేశ్వర్ల తలపై దాడి చేయగా, ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంకటేశ్వర్లు తమ్ముడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. జీవితాంతం ఒకరికొకరు తోడుగా నిలవాల్సిన భార్యాభర్తల మధ్య ఆస్తులు, డబ్బుల విషయంలో తలెత్తిన వివాదం చివరకు ఒకరి ప్రాణాలను బలితీసుకోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు కుటుంబ బంధాలను, బంధుత్వాలను విచ్ఛిన్నం చేయడమే కాకుండా జీవితాలను సైతం విషాదంలోకి నెట్టేస్తాయని ఈ ఘటన మరోసారి చాటిచెబుతోంది. డబ్బు, ఆస్తుల కంటే బంధాలు, బంధుత్వాలు, మానవత్వానికి విలువనిచ్చి సంయమనంతో సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


# ఎన్సీఎల్‌పై అటవీశాఖ కొరడా

- 12.06 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ ఆక్రమణ!
- కోర్టు ఆదేశాలతో అక్రమ నిర్మాణాల కూల్చి వేయించిన
- డీఎఫ్ఓ కె. దామోదర్ రెడ్డి







**హుజుర్నగర్ (మఠంపల్లి) ఆగస్టు 17 (నినాదం):** మఠంపల్లి మండలం సుల్తాన్ పురం రిజర్వాఫారెస్ట్ సర్వే నంబర్ 88 బ్లాక్ నెంబర్ 13లో ఎన్సీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ సుమారు 12 ఎకరాల 6 కుంటల రిజర్వ అటవీ భూమిని ఆక్రమించినట్లు తమ దృష్టికి వచ్చిందని జిల్లా ఫారెస్ట్ డీఎఫ్ఓ కె. దామోదర్ రెడ్డి తెలిపారు. ఆక్రమిత భూమిలో సెక్యూరిటీ గది, పంపు హౌస్, తాగు నీటి కేంద్రం, కార్మికుల షెడ్డు, ఆటస్థలం, ప్రహరి గోడ, ముల్లకంచ, మట్టి రోడ్డు, రేకుల షెడ్లుతో పాటు పలు నిర్మాణాలు చేపట్టినట్లు వెల్లడించారు. దీంతో అటవీశాఖ అధికారులు సిబ్బందితో జెసిబి ని తీసుకొచ్చి అక్రమ కట్టడాలను ఉన్నపలంగా తొలగించారు. ఇంకా పూర్తి సర్వే జరిపి అటవీ భూమిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు ఉన్నా ఇంకా అనధికారికంగా చేపట్టినా నిబంధనల ప్రకారం వాటిని తొలగిస్తామని డీఎఫ్ఓ స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల మేరకు కూల్చివేత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై కంపెనీ యాజమాన్యానికి మార్చి నెలలోనే నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. కంపెనీ తరపున సమర్పించిన పలు పత్రాలను పరిశీలిం చగా, సంబంధిత భూమి అటవీ భూమిగా తేలిందని వివరిం చారు.

**అటవీ భూమిపై అక్రమ నిర్మాణాలా?**

ఎన్సీఎల్ మైనింగ్ సంస్థ అటవీ భూములతో పాటు రైతుల భూముల్లోనూ మైనింగ్ కార్యకలాపాలు నిర్వహి స్తోందంటూ గతంలో పలుమార్లు ఆరోపణలు వచ్చాయి. ఇదే అంశంపై గుండ్లపల్లి గ్రామస్తులు గతంలో ధర్నాలు కూడా నిర్వహించారు. తమ భూముల విషయంలో ఇప్పటికీ న్యాయం జరగలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీ భూముల పరిరక్షణ లో భాగంగా అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ అధికారులు పేర్కొంటు న్నారు.

## ప్రజావాణికి 12 ఫిర్యాదులు



**ఆలేరు, ఆగష్టు 17(నినాదం):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఆలేరు మండలంలో సోమవారం జరిగింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన కార్యక్రమానికి ఎంపీడీవో ఎం సత్య ఆంజనేయ ప్రసాద్ నోడల్ అధికారిగా వ్యవహరించారు. మండ లంలోని వివిధ గ్రామాలతో పాటు ఆలేరు మున్సిపాలిటీ పరిధికి చెందిన ప్రజలు ప్రజావాణికి హాజరై తమ సమస్యలను అధికారులకు వివరిం చారు. ఈ సందర్భంగా మొత్తం 12 ఫిర్యాదులను అధికారులు స్వీకరిం చారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు 4, మున్సిపాలిటీకి 4, మైన్స్ శాఖకు 2, ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు 1, సివిల్ సప్లై శాఖకు 1 ఫిర్యాదు చొప్పున నమోదయ్యాయి. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును ప్రజావాణి ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు తదుపరి చర్యల కోసం పంపించారు. ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పిస్తున్నామని అధికారులు తెలిపారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, మెడికల్ ఆఫీసర్ హైమావతి, వెటర్నరీ డాక్టర్ చైతన్య, సీడీపీవో స్వరాజ్యం, ఎంపీవో అనురాధ, ఏపీవో అరుణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

-భక్తిశ్రద్ధలతో నాగదేవతకు పూజలు



**కూసుమంచి, ఆగస్టు 17, నినాదం న్యూస్ :**

కూసుమంచి మండల వ్యాప్తంగా సోమవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు కొత్త బట్టలు ధరించి సమీపంలోని ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టల వద్ద పాలు పోసి, పసుపు, కుంకుమ, పూలు సమర్పించి నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించారు.మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయం ఆవరణలో ఉన్న పుట్ట వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. పుట్టకు పాలు పోసి, పూలు, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను ప్రార్థించారు.పుట్ట వద్ద అభిరామ్ శర్మ భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు.అదేవిధంగా గణపేశ్వరాలయం శివాలయం లోపల కొలువైన శివుని విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శేషగిరి శర్మ ఆధ్వర్యంలో భక్తులకు శివునికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా శివునికి అభిషేకాలు చేస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నాగుల పంచమి సందర్భంగా మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి పూజలు, నైవేద్యాలు సమర్పించారు. పుట్టలకు పాలు పోసి నాగదేవతను పూజించడం ఆనవాయితీగా వస్తోందని, ప్రతి ఏడాది నాగుల పంచమిని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు పలువురు మహిళలు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లోనూ నాగుల పంచమి వేడుకలు సంప్రదాయబద్ధంగా కొనసాగాయి.

## గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నాం



**ములకలపల్లి, ఆగస్టు 17 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో అశ్వరావుపేట పరిధిలో ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎంపీ నిధులతో చేపట్టిన పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారు ఘనంగా ప్రారంభించారు. ముత్యాలంపాడు గ్రామ పంచాయతీకి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు స్థానిక సర్పంచ్ కల్లూరి కిషోర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, ఘన స్వాగతం పలికారు. ఎంపీ నిధులు రూ. నాలుగు లక్షల 50 వేలు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపేద ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పించే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాలవాగు గ్రామ పంచాయతీకి చేరుకున్న నేతలు, అక్కడ కూడా ఎంపీ నిధులతో మంజూరై నూతనంగా నిర్మించిన. సీసీ రోడ్డును గ్రామ సర్పంచ్ సోడే చైతన్య ఆధ్వర్యంలో ప్రారంభించి. ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. దశాబ్దాలుగా ఉన్న రహదారి సమస్య తీరడంతో ఇరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక సర్పంచ్ ,కల్లూరి కిషోర్ రాచన్న గూడెం సర్పంచ్ మడకం విజయ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి జహీర్ మార్కెట్ వైస్ చైర్మన్ ,కనితి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ తాండ్ర ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,పేటేటి నరసింహారావు పాలకుర్తి రత్న భూషణం, అశ్వరావుపేట నియోజకవర్గ నాయకులు కొప్పుల రాంబాబు, కారం సుధీర్ అశ్వరావుపేట నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ కమిటీ కార్యదర్శులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఈదమ్మ గుడికి రూ.50,000 వేల విరాళం అందజేత



**కల్వకుర్తి ఆగస్టు 17 (నినాదం):**

చార కొండ మండలం జేపల్లీ గ్రామ పంచాయతీ పరిధిలోని దొడ్ల పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఈదమ్మ గుడి నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగల్ విండో ఛైర్మన్ జూపల్లి భాస్కర్ రావు 50,000 యాభై వేల రూపాయల చెక్కుని భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు సిరాజ్, జేపల్లీ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మధు, ఎర్రవెల్లి మాజీ సర్పంచ్ సాయి బిఆర్ఎస్ యువ నాయకులు జేపల్లీ ప్రశాంత్ సత్యం యాదవ్ ఆధ్వర్యంలో చెక్కుని ఈదమ్మ గుడి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, లక్ష్మయ్య, కృష్ణయ్య సత్యం, దిలీప్, అల్లాజి, అంజి, శివ, చింటూ, మహేష్, మాధవరెడ్డి, రామస్వామి, తిరుపతయ్య, లక్ష్మయ్య, శ్రీశైలం, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు

## నూతన స్వయం సహాయక సంఘాల భవనానికి శంఖుస్థాపన



**చిలుకూరు ఆగస్టు 17 (నినాదం )**

చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో నూతనంగా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) వి.ఓ. (విలేజ్ ఆర్గనైజేషన్) నూతన భవనానికి తిపిరిశెట్టి దిపక్ వర్మ జ్ఞాపకార్థం తిపిరిశెట్టి కోటేశ్వరరావు,లింగమ్మ, వెంకటరమణ జయంతి,రవికుమార్,కల్పన లు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దిపక్ వర్మ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, భవన నిర్మాణానికి సుమారుగా 6,00000/ విలువ చేసే 200 గజాల స్థలాన్ని అప్పగించాం ఈ భవనం వలన మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ మహిళల ఆర్థిక స్వాలంబనకు ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. మహిళల సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని, స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈభవనాన్ని దిపక్ వర్మ జ్ఞాపకార్థం నిర్మించినటం వల్ల సమభావన సంఘం మహిళలకు ఎంతో ఉపయోగక రంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కిరణ్, గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, ఉపసర్పంచ్ పాయిలి చంద్రకళ,గన్నా కోటేష్ వర్మ, వేమూరి కృష్ణయ్య,తిపిరిశెట్టి వినయ్, తిపిరిశెట్టి వెంకన్న,నిర్మల,మాజీ సర్పంచ్ తిపిరిశెట్టి కృష్ణ,ఎపియం,సిసి ప్, పాయిలి కోటేశ్వరరావు,నల్లబోతు సత్యనారాయణ,నిగిడాల విరయ్య, సుంకర.సూరయ్య ,బసవయ్య,జయరామయ్య,తిపిరిశెట్టి విరయ్య, కట్టెకోల శ్రీనివాసరావు,మాచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణానికి అనుగుణంగా ఆరుతడి పంటలు సాగు చేయాలి



**ఆలేరు, ఆగస్టు,17(నినాదం):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని ఏఈవో శివకుమార్ సూచించారు. ఆలేరు మండలం రాఘవాపురం గ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వివిధ పంటల సాగు విధానాలు, ప్రయోజనాలపై వివరించారు. ఈ సందర్భంగా పెసలు, మినుములు, ఉలవలు, నువ్వులు, జొన్నలు వంటి ఆరుతడి పంటలను ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయడం ద్వారా సాగునీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అధిక సబ్సిడీలు అందిస్తున్న ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు లభించే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ (ఎఫ్ ఎఫ్ ఎస్) యాప్ గురించి కూడా రైతులకు వివరించారు. ఎరువుల లభ్యత, పంపిణీ తదితర అంశాల్లో యాప్ ఉపయోగాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో రాఘవాపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## మునగాలలో ప్రజావాణికి 10 దరఖాస్తులు

**మునగాల, ఆగస్టు 17 (నినాదం):** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 10 దరఖాస్తులు అందాయి. కార్యక్రమానికి 24 మంది అధికారులు హాజరయ్యారు.వీటిలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి 3, రెవెన్యూ శాఖకు 4, పంచాయతీరాజ్ ఎంపీవో విభాగానికి ఒకటి, వ్యవసాయ శాఖకు ఒకటి, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒక దరఖాస్తు ఉన్నాయి.కార్యక్రమంలో ఎంపీడీవో కె. రమేష్ దీన్‌దయాల్, తహసీల్దార్ వి. సరిత, ఎంపీవో డి. నరేష్, వ్యవసాయ అధికారి బుంగరాజు, పంచాయతీరాజ్ ఏఈ వసంత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు, వైద్యులు సుశాంత్, వినయ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల ప్రజావాణిలో 16 దరఖాస్తులు నమోదు



**చిలుకూరు ఆగస్టు 17 (నినాదం )** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా పదహారు దరఖాస్తులు నమోదయ్యాయి. మండల పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి వచ్చినవి సాధ్యమైనంత వరకు మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 16 దరఖాస్తులు అందినట్లు నోడల్ అధికారి ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు తెలిపారు. రెవెన్యూ శాఖలో భూ సమస్యలు,సాగునీరు విడుదల చేయాలని రైతులు అర్జీలు అందజేయగా. దరఖాస్తులను వెంటనే ఆన్లైన్లో నమోదు చేసి అర్జీ దారులకు రసీదులు అందజేసినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ ధ్రువకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## జేపీసీ జిల్లా అధ్యక్షుడిగా జూకంటి అనిల్‌కుమార్



**ఆలేరు ఆగస్టు,17 (నినాదం):** తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా టంగుటూరు సర్పంచ్ జూకంటి అనిల్‌కుమార్ నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. జిల్లాలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అనిల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు సుర్వి యాదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర పర్యటన

-పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర

**తల్లాడ, ఆగస్టు 17 (నినాదం):**తల్లాడ మండలంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండలంలోని తెలగారం గ్రామానికి చెందిన లకావత్ సాయి కుమార్ ఇటీవల మృతి చెందడంతో ఆయన నివాసానికి సండ్ర వెంకట వీరయ్య వెళ్లారు. సాయి కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను వెంటనే అమలు చేయాలి

**ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**



**ఆలేరు, ఆగష్టు 17(నినాదం):**

పేద కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం నిలిపివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పుట్ట మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహం ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాలు ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చాయని తెలిపారు. ఆడపిల్లల వివాహ సమయంలో ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చేద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని, దీంతో వివాహాలు చేసు కునే పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టు కుని ప్రభుత్వం తక్షణమే స్పందించి పథకా లను సక్రమంగా అమలు చేయాలని కోరా రు. లబ్ధిదారులకు బకాయిలు చెల్లించడం తో పాటు కొత్త దరఖాస్తులకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఆందో ళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరి ంచారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్‌ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుండే సంపత్, ఆడెపు బాలస్వామి, కొలుపుల హరినాథ్, జెల్లి నరసింహులు, ఎసిరెడ్డి మహేందర్‌రెడ్డి, జింకల రామకృష్ణ, పూల శ్రవణ్, కోటగిరి పండరి, దొంతుల ఎల్లేష్, పాసికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, కందుల శ్రీకాంత్, బీజన మధు, కూతాటి అంజన్, ఎండీ జమాల్, ఎలుగల హరికృష్ణ, హరిక చంద్రశేఖర్, కటకం మల్లేష్, మొగిలిపాక కృష్ణ, అలిసిర్ నవీన్, సతీష్, ఎండీ పాయెజ్ తదితరులు ఉన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## వర్షాలు కురవాలని గ్రామదేవతలకు జలాభిషేకం



**చింతపల్లి, ఆగస్టు 17 ( నినాదం):**
గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడి పంటలు కళకళలాడాలని ఆకాంక్షిస్తూ మండల కేంద్రంలోని గ్రామదేవతలకు గ్రామ ప్రజలు సోమవారం ప్రత్యేకంగా జలాభిషేకం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానుకూలంగా వర్షాలు కురిసి, చెరువులు, కుంటలు నీటితో నిండాలని కోరుకుంటూ గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు తొలగి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండాలని ఆకాంక్షించారు. ఈ జలాభిషేక కార్యక్రమంలో నేతల సైదేశ్వర్, కడారి రవికాంత్, కడారి శ్రీకాంత్, జక్కుల వెంకటేష్, ఈడమోని అంజి, కడారి మల్లయ్య, కడారి సాయిలు, బీనమోని అబ్బయ్య, కడారి కృష్ణ, కొడారి వెంకటయ్య, ఎంట్ల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి కోసం బంధువే హంతకురాలు!

### -వెండి ఆభరణాల కోసం తోటికోడలిని కత్తితో పొడిచి హత్య



**బిజినేపల్లి, ఆగస్టు 17 నినాదం:**
ఆస్తి, వెండి ఆభరణాలపై ఆశ ఓ మహిళ ప్రాణాలను బలిగొంది. బిజినేపల్లి మండలం ఇప్పల తండాకు చెందిన కేతావత్ చిత్తెమ్మ (43) హత్యకు గురైంది. మృతురాలి తోటికోడలు కేతావత్ హీరమ్మ అలియాస్ హీరి (55) ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి భూమిని అక్రమంగా దక్కించుకోవడంతో పాటు ఆమె వద్ద ఉన్న వెండి ఆభరణాలను దొంగిలించాలనే ఉద్దేశంతో కత్తితో పొడిచి హత్య చేసినట్లు విచారణలో హీరమ్మ నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. మృతురాలి మేనల్లుడు ముడావత్ వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 216/2026 కింద భారతీయ న్యాయ సంహిత 103(1), 303(2) సెక్షన్లతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనపై పోలీసులు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో గోపూజ కార్యక్రమం



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 17:(నినాదం):**
బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర ఆలయంలో శ్రావణమాసం సోమవారం సందర్భంగా గోరక్ష సేవ సమితి ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు గోమాతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా గోరక్ష సేవాసమితి అధ్యక్షులు నేపాల్ సింగ్ మాట్లాడుతూ గోమాతకు పూజ చేయడం అత్యంత పవిత్రమైనదని అన్నారు. సకల దేవత స్వరూపమైన గోమాతను ప్రతి ఒక్కరూ పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంకు దామోదర్, గోరక్ష సేవా సమితి కార్యదర్శి వినోద్ పట్వారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతులు మంజూరు చేయాలి



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 17:(నినాదం )**
సాలురా జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో అదనపు తరగతులు మంజూరు చేయాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 280 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. గదుల కొరత కారణంగా విద్యార్థులు ఆరుబయట వరండాలో చదువుకోవాల్సి వస్తుందని తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే అదనపు తరగతి గదులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## భక్తిశ్రద్ధలతో నాగ పంచమి వేడుకలు



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 17:(నినాదం ):**
బోధన్ పట్టణంలోని ఏక చక్ర నగర్ లో గల సంతాన నాగమ్మ ఆలయంలో సోమవారం నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేసి, పుట్టలో పాలుపోసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించు కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, కౌన్సిలర్ శరత్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు, వార్డ్ కౌన్సిలర్ గుమ్ములఅశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలి

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీదేవిపల్లి మండల ఎమ్మార్వోకు వినతి



లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 17 (నినాదం): బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పిలుపు మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ లక్ష్మీదేవిపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీదేవిపల్లి మండల ఎమ్మార్వోకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు ఆర్థికంగా అండగా నిలిచాయని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహం భారంగా మారకుండా ఈ పథకాలు ఎంతోమందికి సహాయపడ్డాయని పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా అనేక పేద కుటుంబాల ఇళ్లలో ఆనందం, సంతోషం వెల్లివిరిసిందని వారు తెలిపారు. అలాంటి ప్రజా సంక్షేమ పథకాలను నిలిపివేయాలని ప్రభుత్వం ఆలోచించడం సరైన నిర్ణయం కాదని అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వం పేదలకు ఉపయోగపడుతున్న పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ఉందన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి జాప్యం లేకుండా యథావిధిగా కొనసాగించాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, ఎదురుగడ్డ సురేష్, వినోద్,ఉపసర్పంచ్ శ్రీను, శ్రీకాంత్ నాయక్, రాజవరపుమురళి, తరాల దాము, తరాల మహేష్, శ్రీను పొగాకు వెంకటేశ్వర్లు, శివ, లాలు తండా శ్రీను, ఉప సర్పంచ్ బట్టు రవి, మంగ్య, స్టేజి రమేష్, లావుడియా ప్రసాద్,పెద్దతండ రవి, శివ, చిన్న, నాగరాజు, చిన్ని, వంశీ, చిన్ను, పూర్ణా చారి తదితరులు పాల్గొన్నారు.

## గుండాల ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వినతి

- సమస్యలను వెంటనే పరిష్కరించాలి..
- తుడుందెబ్బ మండల అధ్యక్షులు గోవింద నర్సింహారావు డిమాండ్




**గుండాల, ఆగస్టు 17 (నినాదం):**
మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గోవిందా నర్సింహారావు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. గుండాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, ఫార్మాసిస్టులు 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మందుల కొరతను వెంటనే నివారించాలని కోరారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. యూరియాను ఆన్‌లైన్ విధానంలో సరఫరా చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, సరఫరా విధానంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత ఏర్పడటంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, అవసరమైన ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. గామలపాటి నాగేష్ ఇంటి నుంచి ఆవుల వెంకన్న ఇంటి వరకు, నునావత్ మోహన్ ఇంటి నుంచి చుంచు సాంబశివరావు ఇంటి వరకు, వజ్జ నారాయణ ఇంటి నుంచి వెంకటేశ్వర్లు ఇంటి వరకు సీసీ రోడ్లు మంజూరు చేసి నిర్మించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు.

## రిపోర్టర్ దుగ్యాల రవికుమార్‌కు బీర్ల ఐలయ్య నివాళి



**ఆలేరు, ఆగస్టు 17(నినాదం):**
ఇటీవల మృతిచెందిన తుర్కపల్లి మండలం సాక్షి రిపోర్టర్ దుగ్యాల రవికుమార్ దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని నివాళులర్పించారు. రవికుమార్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రవికుమార్ కుటుంబసభ్యులను పరామర్శించిన ఐలయ్య ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా సమాజానికి సేవలందించిన రవికుమార్ మృతి బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రవికుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రవికుమార్ కుటుంబసభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల హాస్పటల్లో సౌకర్యాలు కల్పించాలి



**మధిర, ఆగస్టు 17 (నినాదం):**
భారత కమ్యూనిస్ట్ మార్క్ లిస్ట్ పార్టీ సిపిఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మధిర వంద పడకల హాస్పిటల్ ను సందర్శించడం జరిగింది. వంద పడకల హాస్పిటల్ లో సిపిఎం పార్టీ బృందానికి పేషెంట్లు అనేక సమస్యలను వివరించారు. కొన్ని సమస్యలను ప్రత్యేకంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు తో పాటు బృందం పరిశీలించి, మరికొన్ని విషయాలను హాస్పటల్ సూపర్డెంట్ రవిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు మాట్లాడుతూ మధిరలో 100 పడకల హాస్పిటల్ పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని, ఈ హాస్పిటల్ పేరుకు మాత్రమే 100 పడకల హాస్పిటల్ అని, ఈ హాస్పటల్లో కనీసం 20 పడకల హాస్పటల్లో ఉన్న సౌకర్యాలు కూడా లేవని, 52 మంది డాక్టర్లు ఇక్కడ పని చేయవలసి ఉండగా, కేవలం 12 మంది డాక్టర్లు మాత్రమే పని చేస్తున్నారని, 32 మంది స్టాఫ్ నర్స్ లు ఉండాల్సి ఉండగా 15 మంది మాత్రమే పనిచేస్తున్నారని, డెంటల్ విభాగానికి చెందిన డాక్టర్ ఉన్నా కానీ ఆ డాక్టర్కు కావలసిన పరికరాలు కానీ, పేషెంట్లను పరిశీలించడానికి కనీసం చైర్ కూడా లేదని, ఇలాంటి పరిస్థితుల్లో వంద పడకల ఆసుపత్రి ఉందన్నారు. గర్భిణీ స్త్రీలను డెలివరీ చేయటానికి కానీ, సిజరింగ్ చేయడానికి కానీ, కనీసం గైకానాలజిస్ట్ డాక్టర్లు ,ఒక్కళ్ళు కూడా లేరన్నారు. ఎక్రే ప్లాంట్ ఉన్నా కానీ ,దానిలో ఉపయోగించే ఫిలిం లేకపోవడం వలన ఎక్రే తీసి పేషంట్లకు ఎక్రే ఫిలింలు లేకపోవడం వలన ఫోన్ ద్వారా వాట్సాప్ కు పంపిస్తున్నామని సిబ్బంది చెప్పటం విశేషం. ఆపరేషన్ కోసం అలాగే సీరియస్ కండిషన్ ఉన్న పేషెంట్లను 100 పడకల హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయకుండా ఖమ్మం పంపిస్తున్నారని ,పంపించవలసిన పరిస్థితి వచ్చింది అన్నారు.

## జీవితంలో ఎదగాలంటే చదువు ఒక్కటే మార్గం



కమలాపూర్, ఆగస్టు 17 (నినాదం) జీవితంలో ఎదగాలంటే చదువు ఒక్కటే మార్గం అనిదాని ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఎన్ఆర్ఐ కంచన కుంట్లవెంకట్రామిరెడ్డి అన్నారు. మండలంలోని అంబాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థి అయిన వెంకట్రామిరెడ్డి వారి తల్లిదండ్రులువెంకట్ రెడ్డి లక్ష్మీ నరసమ్మ ల జ్ఞాపకార్థం నాలుగు లక్షల రూపాయలతోపాఠశాలకు రంగులు వేయించారు. అదేవిధంగా విద్యార్థులు తాగడానికి వాటర్‌కూలర్, స్పోర్ట్స్ డ్రెస్సెస్ అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు గ్రామస్తులు వెంకట్రామిరెడ్డి రెడ్డి సుదా దంపతులను శాలువతోఘనంగా సన్మానించారు. అనంతరం ముఖ్యఅతిథి కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌నవీన్ కుమార్ మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడిన ప్పటికీ తాను చదివినపాఠశాలకి ఏదైనా చేయాలని కోరికతో పాఠశాలకు రంగులు వేయించడం వాటర్ కూలర్‌ఇప్పించడం చాలా గొప్ప విషయమని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొనివిద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి పైకి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌దేశిని ఐలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోజా రమణి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వెంకటరమణారెడ్డి ,రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, ఉమాదేవి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, సంపత్, శ్రీనివాసాచార్య,భారతి, స్వరూప, శ్రీలత, లక్ష్మి, రహమత్ లు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని సమస్త దేవతలను మొక్కిన అన్నదాతలు



**తల్లాడ, ఆగస్టు 17 (నినాదం):**
వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని కోరుతూ గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో గ్రామమంతా తిరుగుతూ బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, శివాలయం, కోట మైసమ్మ తల్లి, కనకదుర్గమ్మ ఆలయం, వేంకటేశ్వరస్వామి ఆలయం, ముస్లిం దర్గా, ఆంజనేయస్వామి ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లికి గ్రామస్థులు నీళ్లు పోసి మొక్కులు చెల్లించుకున్నారువర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోకుండా సకాలంలో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని వనరుణ్ణి వేడుకున్నారు. "వనరుడా కరుణించు.. వర్షాలు కురిపించు.. రైతుల పంటలు పండేలా దీవించు" అంటూ అన్నదాతలు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం వీర మోహన్ రెడ్డి, సర్పంచ్ పెరిక నాగేశ్వరావు,రైతులు దగ్గుల శ్రీనివాస రెడ్డి, కొమ్మినేని రామయ్య, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వెంకట రెడ్డి, గోపాల్ రెడ్డి, భద్ర రెడ్డి, గుండ్ల నాగయ్య, మొక్క బసవయ్య, మొక్క క్రిష్ణర్జున్, కిసర. వెంకటేశ్వర రెడ్డి, అక్కల హరీష్ రెడ్డి, వేమిశెట్టి నాగన్న, లగడపాటి నెహ్రు, గుండ్ల వెంకటేశ్వర్లు, చంద్ర రావు, మంగయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచన

### -పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**అమరచింత, ఆగస్టు 17, (నినాదం):**
జిల్లాలో నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మినుములు, వేరుశెనగ, మొక్కజొన్న, ఆముదం వంటి ఆరుతడి పంటలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ సూచించారు. సోమవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులుతో కలిసి ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ నీటితో సాగు చేసే పంటల ద్వారా నీటి వనరులను ఆదా చేయడంతో పాటు రైతులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. కంది -- మినుములు, ఆముదం -- మినుములు, మొక్కజొన్న -- మినుములు వంటి అంతర పంటల సాగును రైతులు చేపట్టేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి నీటి లభ్యత, నేల పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు ఇవ్వాలని తెలిపారు. రానున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి విజయభాస్కర్, డీఎల్‌పీఓ రఘునాథ్, హౌసింగ్ పీడీ విఠోబా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.